కడుతున్నవి ఇళ్లు కాదు.. ఊళ్లు



ఈమె పేరు మేడా పార్వతి. ప్రొద్దుటూరు మండలంలోని రామేశ్వరం జగనన్న కాలనీలో కుమార్తె గీతాంజలితో కలసి నివాసం ఉంటోంది. గతంలో వీరు ఆర్ట్స్ కాలేజీ వద్ద అద్దె ఇంటిలో ఉండేవారు. ప్రతి నెల రూ.6 వేల అద్దె చెల్లిస్తుండే వారు. గీతాంజలి భర్త ప్రసాద్ ఆటో నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ప్రభుత్వం జగనన్న కాలనీలో స్థలం, ఇల్లు మంజూరు చేసింది. దీంతో వీరు ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. ప్రస్తుతం అద్దె చెల్లించాల్సిన తిప్పలు తీరాయని వారు పేర్కొన్నారు.



ఈమె పేరు హసీనా. ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఈశ్వర్‌రెడ్డినగర్‌లో అద్దె ఇంటిలో నివాసం ఉండేవారు. ప్రతి నెల ఇంటికి రూ.3 వేలు అద్దె చెల్లించే వారు. రామేశ్వరం జగనన్న కాలనీలో ప్రభుత్వం వీరికి స్థలంతోపాటు ఇల్లు మంజూరు చేసింది. దీంతో వారు ఇల్లు నిర్మించుకుని, గత నెలలో చేరారు. హసీనా, ఆమె భర్త నాసీర్ ఖాన్ ఇద్దరూ టైలర్ వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నారు. తమ సొంతింటి కల నెరవేరిందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

ఇదీ వీరిద్దరి పరిస్థితే కాదు. ఎంతో మంది పేదలు జగనన్న కాలనీల్లో ఇల్లు పొందారు. వారందరూ ఇలాంటి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పట్టణ శివారు ప్రాంతాలు నూతన గృహాలతో సరికొత్త శోభ సంతరించుకుంటున్నాయి. జగనన్న కాలనీలు ఊళ్లుగా రూపాంతరం చెందుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన 'నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు' హామీ నెరవేర్చేందుకు అడుగులు వేశారు. పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు శ్రీకారం చుట్టారు. అర్హులందరికీ స్థలాలు మంజూరు చేసి, ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహాయజ్ఞంలా చేపట్టింది. దీంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- పేదల సొంతింటి కల సాకారం
- సర్వాంగ సుందరంగా జగనన్న కాలనీలు
- మౌలిక సదుపాయాలు కల్పన
- లబ్ధిదారుల్లో సంతోషం



జగనన్న కాలనీ డ్రోన్ వ్యూ

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు మండలంలో జగనన్న కాలనీల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఇళ్ల నిర్మాణం పూర్తయితే ఆ కాలనీలు ప్రత్యేక పట్టణాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. రాయలసీమలోనే ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం జరగలేదు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీతోపాటు సోములవారిపల్లె, కొత్తపల్లె, గోపవరం, దొరసానిపల్లె గ్రామ పంచాయతీల పరిధిలోని వారికి ప్రత్యేకంగా జగనన్న కాలనీల్లో ఇంటి స్థలాలను ఇచ్చారు. బొల్లవరం జగనన్న కాలనీ, రామేశ్వరం జగనన్న కాలనీ, మీనాపురం జగనన్న కాలనీలుగా ఇవి రూపుదిద్దుకున్నాయి. ఒక్కొక్క కాలనీలో 6 వేల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల్లోని మిగతా గ్రామాలకు కలిపి మొత్తం 24 వేల ఇళ్లను నిర్మిస్తున్నారు. ప్రొద్దుటూరు ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సుమారు 500 ఎకరాల భూమిని ప్రభుత్వం రూ.200 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసింది. వీటిలో ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ప్రభుత్వం ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి సంబంధించి రూ.లక్షా 80 వేలు మంజూరు చేసింది. నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందిస్తోంది. అంతేకాక ఐరన్, సిమెంట్‌ను సబ్సిడీ ధరలకు ఇస్తోంది. ఒక్కో ఇంటిలో 340 చదరపు అడుగుల్లో లివింగ్ రూమ్, బెడ్‌రూమ్, కిచెన్, టాయిలెట్, వరండా ఉంటాయి. 2 ఫ్యాన్లు, 2 ట్యూబ్‌లైట్లు, 4 బల్బులను ఉచితంగా అందిస్తున్నారు. విద్యుత్ మీటర్‌ను ఉచితంగానే ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు సుమారు మూడు కాలనీల్లో 8 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. చాలా మంది పేదలు వీటిలో నివాసం ఉంటున్నారు. కాలనీల్లో గ్రావెల్ రోడ్లతోపాటు వీధిలైట్లు ఏర్పాటు చేశారు.

గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణం జరగలేదు

చంద్రబాబు ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు ఇళ్ల నిర్మాణ ప్రక్రియ జరగలేదు. ఎన్నికలకు ఏడాది ముందు టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్న లబ్ధిదారులు చాలా కాలంపాటు తిరిగి ఈ డబ్బును చెల్లించే పరిస్థితి ఉండేది. ఈ కారణంగా ప్రజలు టిడ్కో ఇళ్లపై ఆసక్తి చూపలేదు. ముందు డిపాజిట్ చెల్లించిన వారికి ఆ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వం చెల్లించింది. గత ఏడాది డిసెంబర్ 21న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మూడు కాలనీల్లో లబ్ధిదారులకు అధికారులు తాళాలు అందించి గృహ ప్రవేశాలు చేయించారు.



కాలనీలో ఏర్పాటు చేసిన గ్రావెల్ రోడ్లు, విద్యుత్ సౌకర్యం

గ్రామాల్లో భారీగా పోలింగ్

భారీగా నమోదైన మహిళల ఓట్లు



అట్లూరు మండలం తంభళ్లగొంది పోలింగ్ కేంద్రం వద్ద బారులు దీరిన ఓటర్లు (ఫైల్)

అట్లూరు : సార్వత్రిక ఎన్నికల్లో పట్టణాల్లో కంటే గ్రామాల్లో భారీగా పోలింగ్ నమోదైంది. అట్లూరు మండలంలో మొత్తం 77.65 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 18899 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 9360, మహిళలు 9539 మంది ఉన్నారు. వీరిలో 14675 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందులో పురుషులు 6863, మహిళలు 7812 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓట్ల వివరాలు

పోలింగ్ కేంద్రం	గ్రామం	పోలైన ఓట్లు	పురుషులు	మహిళలు	శాతం
197	కమలకూరు	1136	570	536	76.14
198	వలసపాలెం	314	154	160	88.54
199	కమలకూరు	580	278	302	81.21
200	మణ్యంవారిపల్లి	676	333	343	83.58
201	తంభళ్లగొంది	720	354	366	76.67
202	తంభళ్లగొంది	999	468	531	74.77
203	కోనరాజుపల్లి	905	443	462	78.67
204	కోనరాజుపల్లి	773	391	382	75.68
205	కామసముద్రం	904	458	466	81.53
206	కుంభగిరి	861	433	428	76.77
207	గుజ్జలవారిపల్లి	499	256	243	85.77
208	ఎస్.వెంకటాపురం	779	380	379	73.68
209	ఎస్.వెంకటాపురం	959	469	490	73.62
210	కొండూరు	792	390	402	59.09
211	కొండూరు	673	345	328	80.39
212	కొండూరు	516	238	278	73.84
213	అట్లూరు	695	359	336	78.71
214	అట్లూరు	633	332	301	81.04
215	అట్లూరు	771	388	383	81.71
216	అట్లూరు	609	291	318	81.44
217	రెడ్డిపల్లి	1111	569	542	74.62
218	వేమలూరు	842	418	424	80.40
219	ముత్తుకూరు	790	380	410	79.37
220	ముత్తుకూరు	710	352	358	79.72
221	వరికుంట	652	311	341	79.60
	మొత్తం	18899	9360	9539	77.65

పోరుమామిళ్ల మండలంలో పోలైన ఓట్లు..

క్రమ సంఖ్య	పోలింగ్ స్టేషన్	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పురుషులు	మహిళలు
1.	నాగలకుంట్ల	990	729	367	362
2.	నాగలకుంట్ల	797	578	299	279
3.	అక్కలరెడ్డిపల్లె	1107	844	430	414
4.	అక్కలరెడ్డిపల్లె	707	540	307	233
5.	అక్కలరెడ్డిపల్లె	799	625	288	337
6.	ముసల్‌రెడ్డిపల్లె	616	515	250	265
7.	సిద్ధనకిచ్చాయపల్లె	375	315	164	151
8.	కవలకుంట్ల	752	553	265	286
9.	కవలకుంట్ల	538	429	228	201
10.	బుచ్చంపల్లె	547	405	213	192
11.	కొర్రపాటిపల్లె	1029	908	448	460
12.	మార్కాపురం	454	365	182	183
13.	పోరుమామిళ్ల	856	618	309	309
14.	పోరుమామిళ్ల	826	572	294	278
15.	పోరుమామిళ్ల	904	660	298	362
16.	పోరుమామిళ్ల	549	363	177	186
17.	పోరుమామిళ్ల	760	498	247	151
18.	పోరుమామిళ్ల	874	612	306	306
19.	పోరుమామిళ్ల	735	516	239	277
20.	పోరుమామిళ్ల	841	653	320	333
21.	పోరుమామిళ్ల	898	705	337	386
22.	పోరుమామిళ్ల	1104	859	396	463
23.	పోరుమామిళ్ల	1009	703	345	358
24.	పోరుమామిళ్ల	959	672	315	357
25.	పోరుమామిళ్ల	823	573	283	290
26.	పోరుమామిళ్ల	580	441	216	225
27.	పోరుమామిళ్ల	811	604	265	339
28.	పోరుమామిళ్ల	706	495	252	243
29.	దమ్మన్నపల్లె	738	582	321	261
30.	దమ్మన్నపల్లె	643	539	255	284
31.	టేకూరుపేట	850	677	345	332
32.	టేకూరుపేట	609	472	219	253
33.	టేకూరుపేట	981	777	350	427
34.	తిమ్మారెడ్డిపల్లె	984	786	386	400
35.	తోకలపల్లె	680	574	301	273
36.	చెర్లోపల్లె	1369	1060	538	522
37.	పెద్ద యరసాల	1142	830	430	442
38.	పెద్ద యరసాల	489	416	197	219
39.	నరసింగుపల్లె ఓసి	1222	849	394	455
40.	నరసింగుపల్లె ఎస్సీ	1159	872	430	442
41.	రంగసముద్రం	1123	771	393	378
42.	రంగసముద్రం	1146	852	407	445
43.	రంగసముద్రం	991	740	329	411
44.	రంగసముద్రం	876	561	262	299
45.	రంగసముద్రం	1007	668	328	340
46.	రంగసముద్రం	1349	868	416	452
47	పుల్లివీడు	769	635	319	316
48.	పేరమ్మగారిపల్లె	244	212	113	99
49.	బొప్పాపురం	489	434	214	220
50.	చెన్నారెడ్డిపేట	477	395	198	197
51.	సిద్ధవరం	1152	957	478	479
52.	అగ్రహారం	400	332	177	155
53.	చిన్నాయపల్లె	409	341	168	173
54.	చల్లగిరిగెల	1164	937	471	466
55.	క్రిష్టంపల్లె	660	518	259	259
56.	యల్లవపల్లె	395	327	144	183
57.	వెంకట్రామాపురం	883	728	366	362
58.	గానుగపెంట	1070	835	400	435
59.	గానుగపెంట	722	600	259	341

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

బి.కోడూరు : మండలంలోని పాయలకుంట్ల పంచాయతీ యెర్రిఓబన్నబావి సమీపాన కొండపై వెలసిన శ్రీనల్లగొండ లక్ష్మీనరసింహస్వామి 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 20వ తేదీన ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం ప్రాతఃకాలపూజ, మహానివేదన, అభిషేకాలు, అర్చన, తీర్థప్రసాద వినియోగం, మంగళహారతి, భజన తదితర కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు జయరాంబాబుస్వామి నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం, సాయంత్రం 4 గంటల నుంచి కోలాటం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

నేడు శ్రీలక్ష్మీనరసింహస్వామి జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్ : మండలంలోని పెద్దశెట్టిపల్లె పంచాయతీ నరసింహాపురంలో వెలసిన పురాతన శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారి జయంతి మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వామివారికి వేకువజామున విశేష పూజా కార్యక్రమాలు, ఉదయం 6.30 గంటలకు శ్రీలక్ష్మీనరసింహస్వామి హోమం, శ్రీసుదర్శన హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పిస్తారని వారు పేర్కొన్నారు. 10.30 గంటల నుంచి 12.30 లోపు అభిజిత్ లగ్న శుభ పుష్కరాంశంలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం, అనంతరం అన్న ప్రసాద వినియోగం ఉంటుందని వివరించారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తామని తెలిపారు. రాత్రి 7 గంటలకు శ్రీలక్ష్మీనరసింహస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తామని, చెక్కభజన ఉంటుందని ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కనుల పండువగా నత్తడ్‌షా వలీ ఉరుసు

ఖాజీపేట : ఖాజీపేట పట్టణ పరిధి అగ్రహారంలోని నత్తడ్‌షా వలీ దర్గా ఉరుసు ఉత్సవాలు రెండు రోజులుగా అత్యంత వైభవంగా జరిగాయి. మంగళవారం సర్వర్‌ఖాన్ పేట నుంచి జెండా మహోత్సవం జరిగింది. మసీదు నుంచి ప్రారంభమైన జెండా మహోత్సవం రాత్రి దర్గా వద్దకు చేరడంతో ముగిసింది. రాత్రి వేళ అన్వర్ ఖాన్, సర్ఫరజ్ సాబ్రీ చే నిర్వహించిన ఖవ్వాలి అందరినీ అలరించింది. పెద్ద ఎత్తున పిల్లలు, పెద్దలు దర్గా వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉరుసు సందర్భంగా ఏర్పాటు చేసిన ఊయలలు, రకరకాల ఆట పరికరాలతో పిల్లలు ఎంతో సంతోషంగా కటుంబ సభ్యులతో వినోదం పొందారు. భక్తులకు ఆటో శ్రీను అన్నదానం నిర్వహించారు.



నత్తడ్‌షా వలీ దర్గా

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పోరుమామిళ్ల : వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ వైద్యులు లకిడి జయరాం సూచించారు. స్థానిక గ్రంథాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలు చదవటం విజ్ఞాన దాయకమన్నారు. యువకులు, విద్యార్థులు నేడు సెల్‌ఫోన్లకు బానిసలయ్యారని, దానికి దూరం కావాల్సిన అవసరం ఉందన్నారు. మంచి కథలు, దేశనాయకుల చరిత్రలు, పురాణాలు, జనరల్ నాలెడ్జి పుస్తకాల వల్ల ఎంతో ప్రయోజనముందన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గసభ్యులు దాదాపీర్, గురయ్య, లైబ్రేరియన్ ఆఫ్రిది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ జయరాం

వేసవి శిక్షణ శిబిరం

అట్లూరు : విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు, ఆటా, పాటల పోటీలు దోహద పడుతాయని గ్రంథాలయ అధికారి ఎం.సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంపులో భాగంగా పుస్తక పఠనంతోపాటు, వ్యాసరచన, మ్యూజికల్, కబడ్డీ, పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి రేపు నెల 7వ తేదీ వరకు గ్రంథాలయాలలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా అట్లూరు గ్రంథాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

గోపవరం : ఎన్నికల కోడ్ అమలుకు ముందు పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ పేర్కొన్నారు. మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలు, నాడు–నేడు పనులపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో పాఠశాలలు తెరిచే లోపు విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా తరగతుల గదుల మరమ్మతు పనులు జాప్యం జరగకుండా పూర్తి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని భూముల సారవంతం కోసం అన్ని రైతుభరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతున్నందున అవసరమైన రైతులందరూ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కావాలని డిమాండ్ నోటీసు ఇచ్చిన ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. సమావేశంలో తహసీల్దారు రోశయ్య, ఎంపీడీఓ రాధా కృష్ణన్, ఈఓపీఆర్‌డీ హసీనా, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి నాగరాజ

అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చర్యలు

ప్రొద్దుటూరు క్రైం : ఎన్నికల కౌంటింగ్ రోజున ఎవరైనా గొడవలు పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. పట్టణంలోని సంజీవనగర్‌లో పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలతో మంగళవారం నాకా బంది నిర్వహించారు. ప్రతి ఇంటినీ తనిఖీ చేసి రికార్డులు లేని బైక్‌లు, కార్లు, ఆటోలను సీజ్ చేశారు. కొత్త వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అని అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎవరైనా గొడవలు పెట్టుకొని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ యుగంధర్, వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్, టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, త్రీ టౌన్ సీఐ వెంకటరమణ, ఎస్ఐలు చిరంజీవి, శివప్రసాద్, మంజునాథ్, హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రొద్దుటూరులో ప్రజలకు సూచనలు ఇస్తున్న డీఎస్పీ మురళీధర్

శాంతి భద్రతలకు భంగం కల్గిస్తే కేసులు

ఖాజీపేట : శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఖాజీపేట సీఐ రామాంజులు హెచ్చరించారు. స్థానికంగా ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉందని, ఎవరూ గుంపులుగా ఉండరాదని సూచించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజున ఎవరూ బాణాసంచా కాల్చరాదని అన్నారు. రాజకీయ నాయకులు, వారి ప్రత్యర్థుల ఇంటి వద్ద బాణా సంచా కాల్చవద్దని పేర్కొన్నారు. సివిల్ తగాదాలను ఆసరాగా చేసుకుని ఒకరిపై ఒకరు గొడవలకు దిగవద్దని తెలిపారు. అనుమతులు లేకుండా బహిరంగ సభలు, సమావేశాలు, బైక్ ర్యాలీలు నిర్వహించరాదని అన్నారు. ద్విచక్ర వాహనాల స్టంట్స్, బైక్‌కు సైలెన్సర్ తొలగించి పెద్ద పెద్ద శబ్దాలు చేయరాదని సూచించారు. ప్రభుత్వ మద్యం షాపుల వద్ద బహిరంగంగా మద్యం సేవించడం చేయరాదని అన్నారు. గ్రామాల్లో ప్రజలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయవద్దని తెలిపారు. లేకపోతే విద్వేషాలకు లోనై ఘర్షణలకు కారణం అవుతుందని అన్నారు. ప్రశాంత వాతారణంలో అంతా సజావుగా జరిగేందుకు సహకరించాలని అన్ని రాజకీయ పార్టీలకు సూచించారు.

అల్లర్లకు పాల్పడరాదు

బద్వేలు అర్బన్ : అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ పి.యుగంధర్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక అర్బన్ స్టేషన్ ఆవరణలో పట్టణ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉంటుందని, ఎవరైనా గొడవలకు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ముగిసిన తర్వాత గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లేదని అన్నారు. జిల్లా స్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కొంత మంది రాజకీయ పార్టీల నాయకులను గృహ నిర్బంధం , జిల్లా బహిష్కరణ చేయడం జరుగుతుందని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే పెట్రోలు బంకు యాజమాన్యం కూడా ఎన్నికల కోడ్ ముగిసే వరకు బాటిళ్ళలో, క్యాన్లలో పెట్రోలు పట్టవద్దని కోరారు. సమావేశంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



బద్వేలు సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ సీఐ యుగంధర్

సంయమనం పాటించాలి

కలసపాడు : ప్రజలందరూ సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ నాగమురళి తెలిపారు. మండలంలోని చింతలపల్లెలో ఎస్పీ ఆదేశాల మేరకు నాకాబందీ, కవాతు, గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమ మద్యం, మందుగుండు సామగ్రి, ఫైర్‌క్రాకర్స్ వంటి వాటిని తమ వద్ద ఉంచుకోవడం గానీ, విక్రయించడం గాని చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

గోపవరం : ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించుకున్నామని, అదే రీతిలో ఫలితాలు ప్రకటించే వరకు శాంతియుతంగా ఉండాలని బద్వేలు రూరల్ సీఐ విక్రమసింహ అన్నారు. బద్వేలు రూరల్ పోలీసుస్టేషన్ ఆవరణలో ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. అనంతరం రాజకీయ పార్టీల నాయకులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడబోమని ప్రతిజ్ఞ చేయించారు.

మదిరేపల్లెలో నాకాబందీ

దువ్వూరు : మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన మదిరేపల్లెలో పోలీసులు నాకాబందీ నిర్వహించారు. అనుమానాస్పద ప్రదేశాలు, రాజకీయ నాయకుల ఇళ్లలో సోదాలు చేశారు. అనంతరం గ్రామంలోని రాజకీయ నాయకులు, గ్రామస్తులకు ఎస్ఐ శ్రీనివాసులు కౌన్సెలింగ్ నిర్వహించారు.

24 నుంచి ఆధ్యాత్మిక ప్రవచనాలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారిశాలలో ఈ నెల 24, 25, 25 తేదీలలో ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్యసభ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు జ్యోతిష్య విద్యాభాస్కర, దైవజ్ఞ రత్న ఆచార్య సాగి కమలాకర శర్మ నిత్య జీవితంలో శక్తితత్వం-ఉపాసన, శ్రీమద్భాగవతం - నిత్యజీవన సందేశం, మన దైవస్వరూపాల్లో శాస్త్రీయ అవగాహన అనే అంశాలపై ప్రవచనాలు చేస్తారని ఆయన వివరించారు. ప్రవచనాల కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

పోరుమామిళ్ల : అమగంపల్లె బాలమ్మ వృద్ధాశ్రమంలో మంగళవారం 80 మంది వృద్ధులు, దివ్యాంగులకు విందు భోజనం పెట్టారు. బెంగుళూరుకు చెందిన కె. రాజారమేష్, మూకాంబిక దంపతులు కూతురు శరణ్య పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు థెరెసా పేర్కొన్నారు. రాజారమేష్ మిత్రుడు పోరుమామిళ్లకు చెందిన దియ్యాల శ్రీనివాసులు అన్నదాన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు చాపాటి సాయి నారాయణరెడ్డి, పెదుల్లపల్లె ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

దువ్వూరు : ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి మైఖేల్ రాజీవ్ తెలిపారు. మంగళవారం దువ్వూరు మండల ప్రత్యేక అధికారిగా జిల్లా హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ మైఖేల్ రాజీవ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుగుణ శ్రీ, తహసీల్దార్ ఉమారాణి, మండల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి మండలంలోని అధికారులందరూ హాజరు కావాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసినప్పుడు సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. మండలంలో నిర్మిస్తున్న పక్కా గృహాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండలంలో ఏవైనా సమస్య లుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శాంతి, పంచాయతీ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఉపాధి హామీ పథకం ఏపీఓ డాక్టర్ వసంతకుమార్, వెలుగు ఏపీఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి మైఖేల్ రాజీవ్

చలివేంద్రం ఏర్పాటు

మైదుకూరు : తీవ్ర ఎండల్లో దాహం ఉన్న వారికి చలివేంద్రాలు, మజ్జిగ వితరణ కేంద్రాలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని ఏపీ సదరన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ డైరెక్టర్ (టెక్నికల్, తిరుపతి) సుబ్బరాజు, ట్రాన్స్‌కో ఎస్ఈ ఎస్.రమణ అన్నారు. స్థానిక నంద్యాల రోడ్డులోని ట్రాన్స్‌కో విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన మజ్జిగ వితరణ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ పిలుపు మేరకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లాలో 30కి పైగా ఉచిత మంచినీటి చలివేంద్రాలు, మజ్జిగ వితరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మైదుకూరులో ఉచిత మజ్జిగ, తాగునీటి వితరణ కేంద్రం ద్వారా రోజుకి 500 మందికి దాహార్తిని తీర్చే ఏర్పాటు చేశామన్నారు. చలివేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన మైదుకూరు సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులరెడ్డి, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో మైదుకూరు, చాపాడు, ఖాజీపేట, దువ్వూరు మండలాల విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న సదరన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ డైరెక్టర్ సుబ్బరాజు